ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-చింతపల్లి: చింతపల్లిలో అంతర్రాష్ట్ర 'యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3' క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగుతోంది. ఈ క్రికెట్ క్రీడా పండుగలో గురువారం జరిగిన పోటీలు ప్రేక్షకులను అలరించాయి. 40 ప్రోస్ జట్టు, గిరిజన సంక్షేమ కేంద్రకృత ఆశ్రమ పాఠశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. పొట్టి ఫార్మాట్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో గిరిజన ఆశ్రమ పాఠశాల జట్టు తొలుత బ్యాటింగ్‌కు దిగింది. జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 79 పరుగులు చేసింది. ప్రత్యుత్తరంగా బరిలో దిగిన 40 ప్రోస్ జట్టు ప్రారంభం నుంచే దూకుడు చూపించి కేవలం 7 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. తొమ్మిది వికెట్ల తేడాతో 40 ప్రోస్ జట్టు ఘన విజయం సాధించింది.

విజేత జట్టు

ఘనంగా మేడే వేడుకలు

- సిఐటియు ఆధ్వర్యాన పలుచోట్ల కార్మిక జెండా ఆవిష్కరణలు

పాడేరులో జెండాను ఆవిష్కరిస్తున్న చిన్నయ్యపడాల్

ప్రజాశక్తి-పాడేరు: నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. పాడేరు జిల్లా కేంద్రంలో పలుచోట్ల జరిగిన మేడే వేడుకల్లో చిన్నయ్య పడాల్ హాజరయ్యారు. జిల్లా ఆసుపత్రి, ఆర్టిసి కాంప్లెక్స్, పంచాయితీ కార్యాలయం, ముఠా కార్మికుల, జిసిసి కళాసిల ప్రాంగణం తదితర ప్రాంతాల్లో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సాయిబాబా గుడి నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరిగిన మేడే సభలో చిన్నయ్య పడాల్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసేంత వరకు ఐక్య పోరాటం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నాలుగు లేబర్ కోడ్లు అమలయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ఉండదన్నారు. కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ పొందే హక్కు కోల్పోనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎల్.సుందర్రావు. శానిటేషన్ వర్కర్ ముత్యాలమ్మ, గౌరి నాయుడు, ఏఐటియుసి నాయకులు అమర్, సాయి, పంచాయతీ, ముఠా, జిసిసి కళాసిలు. జిల్లా ఆస్పత్రి, స్థానిక ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

మండలంలోని మినుములూరు కాఫీ కాలనీలో కాఫీ కార్మికులు ఎర్ర జెండా ఆవిష్కరణ చేశారు. పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శానిటేషన్ కార్మికుల సంఘం నాయకులు ముత్యాలమ్మ శివ, గిరిజన సహకార సంస్థ వద్ద సీనియర్ ముఠా కార్మికుడు దేవుడు, మెయిన్ రోడ్డు ప్రాంగణంలో ముఠా కార్మికుడు రాజు, పంచాయతీ కార్యాలయం వద్ద శానిటేషన్ కార్మికులు అర్జున్, ఆర్టీసీ కాంప్లెక్స్, మెడికల్ కళాశాల, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ ఎర్ర జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా నాయకుడు సుందర్రావు, మండల నాయకుడు బొంజు బాబు, కాఫీ కార్మిక సంఘం నాయకురాలు కాంతమ్మ, ఏఐటీయూసీ నాయకులు అమర్, సాయి, బిమలమ్మ పాల్గొన్నారు

అరకులోయ: నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మండలంలో వాడవాడలా కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, 4 లేబర్ కోడ్స్ రద్దుకై ఈనెల 20న జాతీయ సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, చట్టాలను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కార్పొరేట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని తెలిపారు. సుంకరమెట్ట, కాఫీ కార్మికులు, కొత్తవలస హెచ్‌ఎంటిసి, పద్మాపురం గార్డెన్, ఏపీ టూరిజం మయూరి, ఏరియా ఆసుపత్రి, గిరిజన మ్యూజియం, ఎండపల్లి వలసలో ఘనంగా మే డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రాం, ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రభుదాసు, శ్రీను, ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్షులు వెంకటలక్ష్మి, ఐకెపి వివో ఏ సంఘం జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, రమేష్, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండలరావు, సిఐటియు మండల నాయకులు హరి, మగ్గన్న, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి.వి.జయ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, ఏపీ టూరిజం వర్కర్స్ యూనియన్ బాబురావు, వనాది, హాస్పటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రఘు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండలరావు, తేజవాలి పెయింట్ సంఘం నాయకులు రాజేంద్ర పాల్గొన్నారు.

చింతూరులో...

చింతూరు : మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడుదామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎర్రంపేటలోని హమాలీ సెంటర్లో, విద్యుత్ కార్యాలయం వద్ద, చింతూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా సినిమా హాల్ సెంటర్లో గిరిజనుల అమరవీరుల స్థూపాల వద్ద, సిపిఎంకార్యాలయం వద్ద మే డే అరుణ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోడియం లక్ష్మణ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల 20న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పుస్తకాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మండల నాయకులు పల్లపు పెద్దరాములు, పుల్లారావు, సుబ్బారావు, పొడిఎంలక్ష్మణ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అరకులోయలో ర్యాలీ చేపడుతున్న నాయకులు

రంపచోడవరం : మేడే సందర్భంగా: సిఐటియు ఆధ్వర్యంలో రంపచోడవరం సీఐటీయూ ఆఫీస్ నుంచి అంబేత్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికపతాకాన్ని అంగన్వాడీ యూనియన్ నేత కె.మంగమ్మ ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల.వాణిశ్రీ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రామలక్ష్మి మంగమ్మ సింగారమ్మ, ఆశా నాయకులు శ్రీలక్ష్మి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, పద్మ, విఒఎ నాయకులు రామకృష్ణ, ఎండిఎం నాయకులు అమ్మాజీ పాల్గొన్నారు.

రంపచోడవరంలో...

నేడు మన్యం బంద్

- ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి, జిఒ-3కి ప్రత్యామ్నాయ ఆర్డినెన్స్ కోసం డిమాండ్
- హామీని మరిచిన చంద్రబాబు సర్కారుపై అసహనం
- ఇప్పటికే బంద్ జయప్రదానికి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: జిఒ-3కు వెంటనే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి గిరిజన స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన స్పెషల్ డిఎస్ సి సాధన కమిటీ ఈనెల 2న శుక్రవారం బంద్ కు పిలుపునిచ్చింది. ఇప్పటికే గిరిజన గ్రామాల్లో ప్రచారం చేపట్టింది. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు 100శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించే జిఒ-3ను సుప్రీంకోర్టు నిరాకరించడంతో వాటి రిజర్వేషన్ రక్షణకు కొన్నాళ్ళుగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయి. షెడ్యూల్డ్ ఏరియాలోని స్కూళ్లలో ఉపాధ్యాయ పోస్టులన్నీ గిరిజన అభ్యర్థులతోనే నింపాలనేది ఆ ఉత్తర్వు ఉద్దేశం. జిఒ-3 కొట్టివేతతో ఆదివాసీల భవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడింది. ఈ తీర్పుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు గిరిజనులకు దక్కకుండా పోతోంది. అప్పటి టిడిపి ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాల్లో 100శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జిఒ-3 (తేదీ. 10.1.2000) ఇచ్చింది. వైసిపి ప్రభుత్వ హయాంలో 22 ఏప్రిల్ 2020లో జిఒ-3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అప్పటి నుంచి జిఒ-3కి ప్రత్యామ్నాయంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి గిరిజనులకు దక్కాల్సిన ఉద్యోగాలను కాపాడాలని, గిరిజన స్పెషల్ డిఎస్ సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులూ, విజ్ఞప్తులూ, నిరసనలూ, ఆందోళనలు చేసినప్పటికీ గత వైసిపి ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. గిరిజన ప్రాంతంలోని కెజిబివిలు, ఏకలవ్య మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయులు, మినిమం టైం స్కేల్ టీచర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను సైతం గిరిజనేతరులతో భర్తీ చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీరని నష్టం జరిగింది. అనేకమంది గిరిజనేతర ఉద్యోగులు ఏజెన్సీకి రావడంతో ఇక్కడి గిరిజన యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. దీంతో ఉద్యోగాల విషయంలో తమకు జరుగుతున్న అన్యాయంపై రగిలిపోతున్నారు.

ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జిఒ-3 రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామని గతేడాది జనవరి 20న అరకు ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మెగా డిఎస్ సి నోటిఫికేషన్ ఇవ్వడంపై మన్యం యువత మరింత రగిలిపోతున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్ సి నోటిఫికేషన్ తో గిరిజన యువత కోల్పోతున్న ఉద్యోగాలను చూసి భగ్గుమంటున్నారు. మెగా డిఎస్ సి నోటిఫికేషన్ లోని 16,347 పోస్టుల్లో అల్లూరి, మన్యం జిల్లాల్లోని షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనులకు కేవలం 45 పోస్టులే దక్కనున్నాయి. అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ లో 400 పోస్టులకు గాను కేవలం 24, రంపచోడవరం డివిజన్ లో 112 పోస్టులకు గాను 6 పోస్టులు మాత్రమే కేటాయించారు. దీంతో, తమ ప్రాంతంలో తమకు దక్కాల్సిన ఉద్యోగాలు దక్కకుండా పోతుండడంతో గిరిజనుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. షెడ్యూల్డ్ ఏరియాలో 100శాతం ఉద్యోగాలను గిరిజనులకే కల్పించే జిఒ-3 రిజర్వేషన్ ప్రత్యామ్నాయంపై గత, ప్రస్తుత ప్రభుత్వాల తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డిఎస్‌సి అభ్యర్థుల ఆందోళనలో మాట్లాడుతున్న అప్పలనర్స (ఫైల్)

మేలుకోకుంటే ఉద్యోగాలు కనుమరుగు

గిరిజనులకు ఉద్యోగాలు దక్కని మెగా డిఎస్‌సిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జిఒ-3 రిజర్వేషన్ కాపాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకే 100శాతం ఉద్యోగ అవకాశాలకు ప్రత్యామ్నాయం చూపాలి. ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలి. యువత మేలుకోకుంటే భవిష్యత్తులో గిరిజన ఉద్యోగులు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. జిఒ-3 రిజర్వేషన్ రక్షణకు ఆదివాసీ యువత ఉద్యమంలోకి రావాలి.

బాలదేవ్,
ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

భవిష్యత్‌పై ఆందోళన నెలకొంది

ఏజెన్సీలో గిరిజనుల ఉద్యోగావకాశాల జిఒ-3 ను కోర్టు రద్దుతో ఉద్యోగాలు కోల్పోతూ భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. జిఒ-3 రిజర్వేషన్ కోల్పోయి గిరిజన యువతకు ఉద్యోగాలు రాక రోడ్డున పడిన పరిస్థితి. జిఒ-3 రిజర్వేషన్ కాపాడుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ లేదా వేరే జిఒ ఇవ్వకపోతే భవిష్యత్ తరాలకు తీవ్ర విఘాతం తప్పదు. ఆదివాసీ స్పెషల్ డిఎస్ సి నోటిఫికేషన్ ఇస్తేనే మాకు కొంతైనా న్యాయం జరుగుతుంది.

కె.సోమేష్ కుమార్, డిఎడ్ అభ్యర్థి
కొరవంగి, పెదబయలు మండలం

ఉద్యోగాలు కోల్పోయాం

ఉద్యోగ నియామకాల్లో, ఉద్యోగోన్నతుల్లో జిఒ-3 గిరిజనులకు రక్షణ కవచంగా ఉండేది. దీనిని రద్దు చేయడంతో ఉద్యోగావకాశాలు కోల్పోయాం. గిరిజనుల ఉద్యోగాలను కాపాడటానికి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి. మాకు అన్యాయం జరగకుండా జిఒ-3కి ప్రత్యామ్నాయం చూపి ఆదివాసీలపై ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. ఆదివాసీ స్పెషల్ డిఎస్ సి నోటిఫికేషన్ ఇవ్వాలి.

పాత్రుడు రాధ, బిఇడి అభ్యర్థి

వరుసగా ఎనిమిదోసారి..

- ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో అల్లూరి జిల్లాలో మారెడుమిల్లి మండలం ఫస్ట్
- ఎంపిడిఒ శ్రీనివాస విశ్వనాథ్‌కు గిరిజన సంక్షేమ ముఖ్యకార్యదర్శి అభినందన

పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి నాయక్

ప్రజాశక్తి- మారేడుమిల్లి : ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో జిల్లాలో మారెడుమిల్లి మండలం తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తోంది. మే నెలలోనూ మారెడుమిల్లి మండలం మొదటిరోజునే 99శాతం పింఛన్ల పంపిణీతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. గడచిన ఏడు నెలలుగా వరుసగా ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణిలో మారెడుమిల్లి మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రికార్డుకెక్కగా, మే నెలలోనూ తన రికార్డులను పదిలపరుచుకుంది. పింఛన్ల పంపిణిలో అల్లూరు సీతారామరాజు జిల్లాలో మారెడుమిల్లి మండలం ప్రథమ స్థానంలో నిలవడంపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నాయక్ అభినందించారు. మారేడుమిల్లి గ్రామ పంచాయతీ దొరల వీధిలో పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసారు. మండలంలో పింఛన్ల పంపిణీకి ముఖ్య బాధ్యులుగా ఉన్న ఎంపిడిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్‌ను ముఖ్య కార్యదర్శి నాయక్ అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ఎంపిపి సార్ల లలిత కుమారి, మండల ప్రత్యేక అధికారి చైతన్య, సర్పంచ్ కె. జాకబ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు

జనసేన క్రియాశీల సభ్యత్వ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి కొయ్యూరు: మండలంలో పదిమందికి జనసేన క్రియాశీల సభ్యతంతోపాటు కిట్లును అందజేశారు. అరకు పార్లమెంటరీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వంపూరి. గంగుల్లయ్య కొయ్యూరు మండల జనసేన పార్టీ మండల కమిటీని సంప్రదించి 10మంది క్రియాశీల వాలంటీర్లు నియమించారు. జనసేన క్రియాశీల సభ్యత్వం ఉంటే కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే క్రియాశీల సభ్యునిగా పార్టీ బలోపేతానికి, జనసేన విధానాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. జనసేన క్రియాశీల సభ్యత్వం కింద సభ్యుని నుంచి సేకరించిన రూ.500లకు మరో రూ.1500 కలిపి అధినేత పవన్‌కల్యాణ్ ఆరోగ్య,ప్రమాదబీమా చెల్లిస్తున్న విషయాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు సాగిన. బుజ్జిబాబు మహిళ అధ్యక్షురాలు సెగ్గే. భావనసాయి, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు.శేషుబాబు, మండల ఆర్గనైజర్ పిట్టా.సుధీర్ బాబు సహ కార దర్శి సిద్దూ, ఉపాధ్యక్షుడు పూర్రా.రాజేష్, నాగేంద్ర, గంటా. శివాజీ, కొన్నిశెట్టి. నానాజీ, రాఘవ రాజు బంగారు బాబు, మల్లేష్, వీర వెంకటరమణ ,దుర్గా పవన్ పాల్గొన్నారు.

గిరిజన రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలి

- రబ్బరు సాగుకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం
- మూడేళ్లలో 2,500 ఎకరాల్లో సాగు విస్తరణ లక్ష్యం
- రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం.నాయక్

ప్రజాశక్తి -మారేడుమిల్లి: ఏజెన్సీలోని గిరిజన రబ్బర్ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎం నాయక్ వెల్లడించారు.. గురువారం మారేడుమిల్లి మండలం పూజారిపాకలు గ్రామంలోని రబ్బర్ రైతుల సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ మాట్లాడుతూ మూడేళ్లలో 2500 ఎకరాలలో రబ్బర్ ప్లాంటేషన్ వేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలంలో నేషనల్ రబ్బర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రబ్బరు రైతుల నుంచి దరఖాస్తు వచ్చిందని, దీనికి రూ. ఐదు కోట్ల బ్యాంకు రుణం లభిస్తుందన్నారు. మండలంలో ఎన్ని ఎకరాలలో రబ్బర్ ప్లాంటేషన్ వేసింది ఎంతమంది రైతులున్నది? ఒక సంవత్సరానికి ఒక్క ఎకరానికి రబ్బర్ సీట్ల వలన ఎంత ఆదాయం వస్తుందో ఆరా తీశారు. మారేడుమిల్లి మండలంలో రబ్బరు నర్సరీ ఏర్పాటు చేయాలని, రబ్బర్ మొక్కలు గిరిజన రైతులకు సరఫరా చేయాలని, రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రబ్బర్ ముక్కలు, రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటుకు తగు చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రాంతంలో రబ్బర్ ప్లాంటేషన్ వేసుకునుటకు ఎంతమంది రైతులు సిద్ధంగా ఉన్నది ఆరా తీశారు. ముందుగా ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామాలలో 800 ఎకరాలలో రబ్బర్ ప్లాంటేషన్ వేయుటకు ఒక ప్రత్యేక అధికారిని, ఇద్దరు హార్టీకల్చర్ అసిస్టెంట్లను నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం జాబు కార్డు ఆధారంగా ఒక్కొక్క రైతు ముందుగా ఒకటిన్నర ఎకరాలలో రబ్బర్ ప్లాంటేషన్ వేయించాలని సూచించారు. మూడేళ్లలో 2500 ఎకరాలలో రబ్బర్ ప్లాంటేషన్ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. . రబ్బర్ ప్లాంటేషన్ అభివృద్ధి హార్టీకల్చర్ అసిస్టెంట్లకు, రబ్బర్ ప్లాంటేషన్ నర్సరీల ఇన్‌ఛార్జిలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం రబ్బర్ ప్రాసెస్ యూనిట్లు, రబ్బర్ పాలు ఏ విధంగా సేకరిస్తున్నదీ పరిశీలించారు. పదిమంది రైతులకు ఒక రబ్బర్ ప్రాసెసింగ్ యూనిట్, స్మోక్ రూమ్ షెడ్లు, అదేవిధంగా నర్సరీలు ఏర్పాటుకు తగు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సార్ల లలిత కుమారి. పిహెచ్ఒ చిట్టిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ. ఐ.శ్రీనివాసరావు, డి చైతన్య, ఎంపిడిఒలు శ్రీనివాస్ విశ్వనాథ్, సుండం శ్రీనివాసరావు దొర, జానకి రామారెడ్డి, కమలాకర్, ఉపాధి హామీ పథకం ఎపిఒ స్వామి రైతులు పాల్గొన్నారు.

పూజారిపాకలు రబ్బరు సేకరణను పరిశీలిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నాయక్

ఉపాధి చట్టంపై కూలీలకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న పారా లీగల్ వాలంటీర్లు

ప్రజాశక్తి.- అడ్డతీగల : అడ్డతీగల మండలం దాన్యంపాలెం పంచాయతీ జల్లూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు మేడే సందర్భంగా ఉపాధి హామీ చట్టంపై అవగాహన కల్పించారు. అడ్డతీగల జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ పరిధిలో పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా లీగల్ వాలంటీర్లు తీగల బాబురావు, మోడిద నూకరాజు ఉపాధి పని ప్రదేశానికి వెళ్లి కూలీల హక్కులు, చట్టపరంగా వారికి ఏయే సౌకర్యాలు వర్తిస్తాయో వివరించారు.

చట్టం నిబంధనలకు లోబడి ఉపాధి కూలీలకు పనికల్పన, వేతనాలు చెల్లింపు, ఏయే సౌకర్యాలు కల్పించాలో వివరించి, అవి లేకుంటే ఏం చేయాలో తెలియజేశారు. పని ప్రదేశంలో వసతులు, ఈ-శ్రమ్ ఇన్సూరెన్స్ కోసం, పని పొందే విధానం కోసం, సకాలంలో వేతనం రాకపోతే ప్రభుత్వం నుండి లబ్ది పొందే విధానం తదితర విషయాలపై అవగాహన కల్పించారు.

సమస్యలు పరిష్కరించాలి

వైద్య ఆరోగ్య సిబ్బంది దీక్షలకు సిఐటియు సంఘీభావం

మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

ప్రజాశక్తి-పాడేరు: గ్రామస్థాయి వైద్య ఆరోగ్య సిబ్బంది సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు స్థానిక ఐటిడిఏ ఎదుట నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్య సిబ్బంది నాలుగు రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నా ఆరోగ్యశాఖ అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎల్ సుందర్ రావు తో కలిసి ఆయన దీక్ష లకు మద్దతు తెలియజేశారు. 9 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న జీతాలు ఒక్కొక్కరికి ఒక్కొక్క లాగా పడుతున్నాయని అన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలని, ఈపీఎఫ్ఓ పునర్ధరించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్టర్ అందించాలని తదితర డిమాండ్లతో చేస్తున్న పోరాటానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ. జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుజ్జన్న, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దీక్షకు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మద్దతు

దీక్షా శిబిరంలో మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-పాడేరు టౌన్: జిల్లా కేంద్రం పాడేరులోని ఐటిడిఎ గేటు ఎదుట వైఎస్ఆర్-టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ టి.సురేష్ చేపడుతున్న నిరవధిక తనిరాహార దీక్షకు గురువారం మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మద్దతు తెలిపారు. గిరిజన స్పెషల్ డిఎస్ సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సురేష్ చేపడుతున్న దీక్షలు గురువారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. జిఒ-3పై ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా చంద్రబాబు ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. జిఒ-3కి ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా షెడ్యూల్డ్ ఏరియాలోని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగాలన్నీ స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేయాలని అన్నారు.

వాడవాడలా మేడే జెండా రెపరెపలు

అనంతగిరిలో పాల్గొన్న జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి-యంత్రాంగం
అనంతగిరి: మే డే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్స్ రద్దు కై కార్మికులు పోరాటం చేయాలని జడ్పీటీసీ దీసరి .గంగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మే డేను సిఐటియు మండల కార్యదర్శి కిల్లో. మోస్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, అంగన్వాడీ యూనియన్ నాయకు రాలు సిహెచ్ కళావతి పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం గంగరాజు మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు మేలు చెయ్యడం కోసం కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ములియగుడ గ్రామంలో గెమ్మెల దేవన్న ఆధ్వర్యాన మేడే వేడుకలు జరిగాయి. భవన నిర్మాణ శాఖ కార్యదర్శి సమర్ది నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. బొర్రలో గైడ్స్ యూనియన్ నాయకులు కిల్లో సోమేశ్వరావు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు సిఐటియు మండల కార్యదర్శి కిల్లో. మోస్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, గిరిజన సంఘం నాయకులు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి .దేముడు, మండల కార్యదర్శి నరాజి మలేశ్వరరావు, అంబులెన్స్ డ్రైవర్ యూనియన్ నాయకులు పాంగి శ్రీరాం, పాంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

ముంచింగిపుట్టు: మండల కేంద్రంలోనీ నాలుగు రోడ్ల కూడలి వద్ద మండల సిఐటియు అధ్యక్షులు శంకర్రావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు.నాలుగు రోడ్ల కూడలి నుండి స్థానిక కళ్యాణ మండపం వరకు ర్యాలీ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారావు, మండల అధ్యక్షులు రాజు, సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు మండి అనిల్ కుమార్ , కొర్ర త్రినాథ్ ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఐద్వా మండల అధ్యక్షురాలు ఈశ్వరి పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని హెూలీ గ్రౌండ్ వద్ద ఆదివాసి గిరిజన భవన నిర్మాణ కార్మికులు సిఐటియు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక కార్మిక సంఘం నాయకులు సిద్దేశ్ ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ 26 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌పీవీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిక్కుల పాపారావు, గిరిజన మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సొంటేన హైమావతి, గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణా రావు పాల్గొన్నారు.

డుంబ్రిగూడ: మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. చాపరాయి జలపాతం వద్ద జెండాను ఇంచార్జ్ మేనేజర్ అప్పారావు ఎగురవేశారు. మండల కేంద్రంలోని అల్లూరి జంక్షన్ వద్ద సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్ గురుమిసింగ్ జెండాను ఎగరవేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి మహేశ్వరావు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు, మండల నాయకులు పి సురేష్ కుమార్, పి.సత్యనారాయణ, అంగన్వాడీ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కె.కొండమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని తాజంగి, చింతపల్లి మండల కేంద్రంలో ఆయా రంగాల కార్మికులు ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. సిఐటియు అల్లూరి జిల్లా నాయకులు ధనుంజయ్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి, మండల కమిటీ సభ్యులు కొర్ర హేమంత్ కుమార్(పండు), మజ్జి రాంబాబు, లోవరాజు, అంగన్వాడి యూనియన్ మండల నాయకులు పండా నీలమ్మ చెల్లాయమ్మ మినుముల జ్యోతి పాల్గొన్నారు.

ముంచింగిపుట్టులో ర్యాలీ....

చింతపల్లి: ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయ వనరులని ఎంటీటీఎస్ యు.వి.ఎన్. శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్థానిక కార్మికులతో కలిసి ఈ మే డే వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

పెదబయలు: మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకుడు సిహెచ్ రామారావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో సిఐటియు జెండాను అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు మోదకొండమ్మ ఎగురవేసారు. సిఐటియు మండల కార్యదర్శి దీనబంధు, వివిఎస్ యూనియన్ అధ్యక్షులు వి. మహేష్, దేవినాయుడు, అంగన్వాడి యూనియన్ మండల నాయకులు అన్నపూర్ణ, సత్యవతి పాల్గొన్నారు.

సీలేరు: జీకే వీధి మండలం సీలేరులో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం వద్ద కార్మిక పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్‌కె.సుభాన్, బ్రాంచ్ అధ్యక్షులు లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానే అమలు చేయాలన్న లేబర్ కోడ్స్ రద్దు, ఇతర హక్కుల సాధనకు ఈనెల 20న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి విష్ణుకుమార్, యూనియన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, లక్ష్మణ్, రమణ హబీబుల్లా, ఏపి జెన్‌కోకాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: సిఐటియు ఆధ్వర్యంలో బుట్టాయగూడెం సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ సిబ్బంది కార్మిక జెండా ఆవిష్కరించారు. సిపిఎం ఆధ్వర్యంలో 65 కేంద్రాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐవి, మండల కార్యదర్శి కాక అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు పాయం బాలకృష్ణ, ఐ పద్మ, ఇరప అజయ్, సవలం రాము, హుస్సేన్, సొంటే రామారావు, జె హరనాథ్, దేగల మాధవరావు పాల్గొన్నారు.

విఆర్ .పురం : మండలంలోని వివిధ గ్రామాల్లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విఆర్ పురం నుండి రేఖపల్లి ప్రధాన స్తూపం సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు.. అమరవీరుల స్తూపం వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు కార్మిక జెండాను ఎగరవేసి అమరవీరులకు నివాళులర్పించారు. మేడే ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ పూజెం ప్రదీప్ కుమార్, సీనియర్ నాయకులు పంకు శ్రీరామమూర్తి సర్పంచులు వేట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, పొడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, వట్టి రమేష్, గుండుపూడి లక్ష్మణరావు, చీరపు తాతబాబు, సోడే మల్లయ్య, కుంజా.కన్నయ్య, చిక్కాల.రామారావు, పండ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ నాలారపు ప్రకాశరావు, పిసా కార్మిక సారా పాందురాజు, ఏంటూ, చిన్ని సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి, రంగమ్మ, కనకమ్మ పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో...

రేఖపల్లి జంక్షన్ వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో కార్మిక పతాకాన్ని యూనియన్ సీనియర్ సభ్యులు సి.హెచ్.శాంతకుమారి ఆవిష్కరించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.వెంకట్ అధ్యక్షతన సభలో జిల్లా కార్యదర్శి, ఎన్.నాగేశ్వరరావు, ఎన్.జగదీష్, ఎస్.రామకృష్ణ, ఎస్.అజయ్ కుమార్, ఎం.భీమయ్య, టి.అర్జున్, ఎస్.వీరాజు, ఎస్.పవన్ కల్యాణ్, ఎస్.ప్రేమ్ పాల్గొన్నారు.

కూనవరం: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఎర్ర జెండాలు రెపరెప లాడాయి. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జెండాను మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు కొమరం పెంటయ్య, సిపిఎం నాయకులు పాయం సీతారామయ్య మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడాలని, ఇతర కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తాళ్లూరు శ్రీనివాసరావు, గడ్డిపాటి షణ్ముఖేశ్వరావు, సీనియర్ నాయకులు తలారి నాగరాజు, సోముల సత్యనారాయణ, తమ్మయ్య,కొండా ఈశ్వర్లు,సుధారాణి, సర్పంచ్ బొగ్గరామారావు, ఎంపిటిసి అమ్మాజిదేవి, మాడెం బాబు, ఆశ వర్కర్లు అంగన్వాడీలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మేడే స్ఫూర్తితో హక్కులు ఐక్యతను కాపాడుకుందాం ముందుకు సాగుదామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు పిలుపునిచ్చారు. గురువారం రాజవొమ్మంగిలో మే డే సంబరాలు సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. రాజవొమ్మంగిలో సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకురాలు ఎన్ మంగ ఎగరవేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలి అని నినదించారు. అనంతరం సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఈ రామరాజు యుటిఎఫ్ గిరిజన సంఘం ఇతర ప్రజా సంఘాల నాయకులు పి రామరాజు, డి పైడిమల్లు, ఎస్ ఆచ్చారావు, కె వెంకటలక్ష్మి, కొండ్ల సూరిబాబు, టి.శ్రీను, మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, థింసా,కార్మిక సంఘాల గీతాలకు లయబద్ధంగా చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్వాడి ఆశ తాపీ మేస్త్రీ ఎలక్ట్రికల్ హమాలి గిరిజన సంఘం డివైఎఫ్ఐ, యుటీఎఫ్ సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు.సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు,ఎన్ అచ్చారావ్,కె జగన్నాథం,ఎం రమేష్, సిహెచ్ రాంబాబు,కె రాంబాబు,ఎ యోహాన్, బద్రి,ఎన్ రామకృష్ణ,ఎస్ నాగు, సత్యవతి,అమ్మిరాజు,రత్నం, మోహన్,పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మికులు

అడ్డతీగల : స్థానిక మండల కేంద్రంలో వినాయక తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో అంగన్వాడీ, మిడ్డేమీల్, ఎలక్ట్రికల్, హాల్ టెక్, పెయింటింగ్, సెంట్రింగ్ వర్కర్స్, కార్పెంటర్స్ ఇతర రంగాల కార్మికులు పాల్గొని, కోలాటం డప్పు మేళాలతో భారీ ర్యాలీ నిర్వహించారు పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. రంపచోడవరం డివిజననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చీకట్ల శామ్యూల్, సిఐటియు మండల అధ్యక్షుడు సురేష్, సిఐటియు డివిజన్ నాయకురాలు బి నిర్మల ,చాగంటి ఆదినారాయణ, నక్క పెంటారావు, నెంబర్ అప్పారావు లింగం పెద్దకాపు, చింతాజీ అబ్బులు, శ్రీను పాల్గొన్నారు.

కొయ్యూరు : కొయ్యూరు డవునూరు నిమ్మలపాలెం గ్రామంలో సిపిఎం నాయకులు ఎస్ సూరిబాబు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకురాలు అచ్చమ్మ ముత్యాలమ్మ, నిమ్మలపాలెం డౌనూరు లో సోమయ్య చిట్టిబాబు సాన భీమరాజు భారతి పాల్గొన్నారు.

దేవీపట్నం : ఇందుకూరుపేట సత్యసాయి పంప్ హౌస్ వద్ద సిఐటియు దేవీపట్నం మండ ప్రధాన కార్యదర్శి కట్టమూరు వీరబాబు ఆధ్వర్యంలో కార్మిక పతాకావిష్కరణ, ర్యాలీ నిర్వహించారు ఆశా వర్కర్లు పెనికిలపాడు. కె రాధ. గొందూరు. కె.పోచమ్మ. మంటూరు. కె.చిన్నమ్ములు. చిన్న రమణయ్యపేట ఎల్ సత్యవతి, గంగంపాలెం. కే లక్ష్మీదేవి, సత్యసాయి సిబ్బంది పి శ్రీను, కె.తాతాజీ, టి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లిలో జిసిసి కార్మికుల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండా ఆవిష్కరించారు. జిసిసి కార్మికుల అప్పారావు, రామిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు...

వై రామవరం : సిఐటియు ఆధ్వర్యం పనసలపాలెం, వై రామవరం ప్రభుత్వ ఆసుపత్రి ముందు, వై రామవరం అంగన్వాడి సెంటర్ మేడే జెండాను ఆవిష్కరించారు వై రామవరం మెయిన్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు జి బేబీరాణి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. సిఐటియు సీనియర్ నాయకురాలు కె,బుల్లెమ్మ మేడే జెండాను అవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి కె.శాంతిరాజు సహాయ కార్యదర్శి కే వీరలక్ష్మి, బి అమ్మని, రాజులమ్మ, రామలక్ష్మి, ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

మారేడుమిల్లిలో జిసిసి కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

పెదబయలులో పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

94.39 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తిపాడేరు/పెదబయలు, :- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పించను పథకాన్ని లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పెదబయలు మండలం, వనబంగి పంచాయతి మారుమూల పివిటిజి గ్రామమైన జడిగూడలో కలెక్టర్ స్వయంగా ఫించన్ల పంపిణీని చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్దిదారులకు పించన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందజేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని దానిని అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఫించన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,22,403 మందికి రూ. 51,48,66,500 లు లబ్ది చేకూరుతుందన్నారు. మొదటి రోజైన గురువారం సాయంత్రం 06.00 గంటల సమయానికి సుమారు 94.39 శాతం మందికి ఫించన్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 1,22,403 మందికి రూ. 51,48,66,500లు పించన్లు మంజూరు కాగా సాయంత్రం 6 గంటలకు 1,15,533 (94.39%) మందికి రూ.48,49,80,500లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణయ్య, తహసిల్దార్ జి. రంగారావు, డి ఆర్ డి ఎ ఏపిఎం దేవమంగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీఓ సూరిబాబు, వైస్ ఎంపిపీ కొర్ర రాజబాబు, వనబంగి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్రా కాసులమ్మ పాల్గొన్నారు.

మెడికల్‌రిప్స్‌కు చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి- విశాఖకలెక్టరేట్: మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్టం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.వి.కష్ణయ్య డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ జిల్లా మహాసభ గురువారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి సంబంధించిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ అమలు జరపాలని, కొత్తగా వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల దీనికి విఘాతం జరిగే ప్రమాదం ఉందని, కనుక ఈ నెల 20న జరగబోయే సార్వత్రిక సమ్మెలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరూ పాల్గొనాలని పిలుపుఇచ్చారు. అదేవిధంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు సంబంధించిన సేల్స్‌బేస్డ్ విక్టమైజేషన్స్, సర్వలెన్స్ అంటే మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి వాళ్ల ఉనికిని ట్రాక్ చేయడం, ప్రైవసీకి భంగం కలుగుతుందని, వాళ్లకు సంబంధించిన పని పద్ధతులను సెక్షన్ 2జె వర్తింపజేయాలని, మందుల ధరలు తగ్గించాలన్నారు. కనీస వేతన చట్టం మెడికల్ రిఫ్రిజిరేటర్స్ అమలు చేయాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్ అందరినీ హైలీ స్కిల్ కేటగిరిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కెవిపి చంద్రమౌళి మాట్లాడుతూ మేడే విశిష్టత వివరించారు. నకిలీ నాసిరకం మందులు తయారీదారుల శిక్షించాలని, బ్లాక్‌లో మందులు అమ్మకాలు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.వి.సుధాకర్, కార్యదర్శిగా డి.స్రవంత్, కోశాధికారిగా రామారావు, ఉపాధ్యక్షులుగా పి. శ్రీనివాస్, సన్యాసిరావు, సహాయ కార్యదర్శులుగా మహేష్, వర్మ మరో 30 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మెడికల్ రిప్రజెంటేటర్స్ కి సేల్స్ బాధ్యతగా చేస్తూ డిస్ట్రిబ్యూటర్లు మెడికల్ రిప్రజెంట్లను దోచుకుంటు న్నారని దీనినీ అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని చెప్పారు. రాష్ట్రకార్యవర్గ సభ్యులు కిరణ్‌కుమార్‌చౌదరి స్టీల్‌ప్లాంట్స్‌ని విక్రయించవద్దని, స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడతామని తెలియజేశారు. అధికసంఖ్యలో మెడికల్ రిప్రజెంటేటివ్స్‌తో పాటు ఎఫ్‌ఎంసిజి రిప్రజెంటేటివ్స్, అనకాపల్లి, నర్సీపట్నం నుంచి నాయకులు పాల్గొన్నారు.

మన్యం బంద్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి -రంపచోడవరం వందశాతం ఉద్యోగాల సాధన కమిటీ, ఆదివాసీ సంఘాల కూటమి, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఈనెల 2న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల కూటమి' నాయకులు ఆదివాసీ చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, ఆదివాసీ గిరిజన సంఘం" రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు పిలుపునిచ్చారు..ఆదివాసీ నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యోగులు తల్లిదండ్రులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు పేసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు అందరూ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చింతపల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు

విఆర్ పురం: 2న మన్యం బందును జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు పూనెం ప్రదీప్‌కుమార్‌కోరారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏజెన్సీలోఉపాధ్యాయ నియామకాల్లో 100 శాతం ఉద్యోగాలు గిరిజన యువతి, యువకులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 3 ప్రయోజనాలను పునరుద్ధరించాలని కోరారు. ఆదివాసీలకు స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. మన్యం బంద్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక , కర్షక, విద్యార్థి , వ్యాపార, విద్యాసంస్థలు, మేధావులు వివిధ సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

రాజవొమ్మంగి: ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి సాధనకు ఆదివాసి జెఎసి, ఆదివాసి గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో రాష్ట్ర ఏజెన్సీ బందును జయప్రదం చేయాలని ఆదివాసీ నాయకులు వజ్రపు అప్పారావు, వంతు తాము సూరిబాబు,కొండ్ల సూరిబాబు,కుంజం జగన్నాథం పిలుపునిచ్చారు. ఇటీవల విడుదల చేసిన మెగా డిఎస్‌సిలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు తీరని నష్టం జరిగిందని, గిరిజన ప్రత్యేక డిఎస్‌సి ప్రకటనతో వారికి న్యాయం చేయాలని, ఇచ్చిన హామీ మేరకు జిఒ 3 ప్రయోజనాలను పునరుద్ధరించాలని కోరారు. బంద్‌కు మండలంలోని అందరూ ఆదివాసి నేతలు ఉద్యోగులు నిరుద్యోగులు వ్యాపార దుకాణదారులు సహకరించాలని కోరారు.

అరకులోయలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపి శ్రేణులు పాల్గొవాలి : ఎమ్మెల్యే మత్స్యలింగం

అరకులోయ: ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, జీవో నెంబర్ -3 పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2న నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర మన్యం బందులో వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పిలుపునిచ్చారు. జీవో -3 కు ప్రత్యామ్నాయంగా నుతన జీవో విడుదల చేయాలన్నారు. పార్టీల కతీతంగా గిరిజనులంతా ఏకతాటిపై నిలబడి స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ కు ఆర్డినెన్స్ విడుదల చేయాలని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో అధికారంలో వచ్చాక జీవో 3 పునరుద్ధరించి,గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే వచ్చేలా చూస్తారని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

చింతపల్లి: రాష్ట్ర మన్యం బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని గిరిజన సంఘం నాయకులు పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవిలు పిలుపు నిచ్చారు. చింతపల్లిలో డీఎస్సీ అభ్యర్థులతో నిరసన తెలియజేశారు.గిరిజన స్పెషల్ డిఎస్సికి ఆర్డినెన్స్ తీసుకురావాలని, జీవో 3 పునరుద్ధరణ చేసి 100శాతం గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 3 రద్దుతో వందలాది ఉద్యోగ అవకాశాల్ని కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ సభ్యులు సరమండ శ్రీకాంత్, అభ్యర్థులు పాల్గొన్నారు.

అరకులోయ: బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ ప్రత్యక డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అరకులోయ గిరిజన సంఘం భవనంలో గోడ పత్రికను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆవిష్కరించారు. జీవో -3 ని పునరుద్ధరించి ఆదివాసి స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వంతాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు చేయడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2న జరిగే బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కిల్లో జగనాథం, హరి, సహదేవ్, డిఎల్ఓ జిల్లా నాయకులు కొర్రా ప్రసన్న, ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్, పెసా కమిటీ సభ్యులు ఎం.రమేష్ రాజ్ కుమార్, డీఎస్పీ అభ్యర్థులు పాల్గొన్నారు.



విఆర్.పురంలో మాట్లాడుతున్న ప్రదీప్ కుమార్

నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి -రంపచోడవరం: రంపచోడవరం ఐటిడిఎకు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంఎం.నాయక్‌కు యుటిఎఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ పక్షాన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అన్ని కేడర్ల ఉపాధ్యాయ పోస్టులను స్పెషల్ డిఎస్సీ నిర్వహించి గతంలో వలే గిరిజన అభ్యర్థులచే నియామకాలు చేపట్టాలని, గిరిజన సంక్షేమ శాఖలోఉపాధ్యాయులకు వెంటనే బదిలీల నిర్వహించాలన్ని, 2001, ఆ తర్వాత గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులుగా నియమితులైన శిక్షణ పొందనిఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు మంజూరు చేసినట్టే నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, . గిరిజన సంక్షేమ విద్యాలయాలలో విద్యార్థులకు కాస్మెటిక్స్, ట్రంక్ బాక్స్ నేరుగా సరఫరా చేయాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలకు ఏఎన్ఎం, కంప్యూటర్ ఆపరేటర్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టల్ మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ విద్యాలయాలలో తరచుగా సంభవిస్తున్న విద్యుత్, నీటి సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు మండలాలకు ఒక ప్లంబర్, ఎలక్ట్రీషియన్ ను నియమించాలని, రంపచోడవరం పిఎంఆర్‌సి భవన సముదాయంలో ఉన్న ఇతర విభాగాల కార్యాలయాలను ఖాళీ చేయించి, ఆ భవనాన్ని ఉపాధ్యాయుల శిక్షణకు విద్యా విషయాల మానిటరింగ్‌కు వినియోగించాలని కోరారు.జిఒ1, ప్రకారం మిగిలిన ఏజెన్సీ డిఇఒ, డివైఇఒ పోస్టులను అర్హత గల గిరిజన పిజి హెచ్‌ఎంలతో భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు సెలవు దినాల్లో వేస్తున్న అదనపు డ్యూటీలో రద్దు చేయాలని కోరారు. దీనిపై గిరిజన సంక్షేమ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు యుటిఎఫ్ నేతలు తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ నాయక్‌ను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె. ఆదిరెడ్డి , కె.సూరిబాబు, రంపచోడవరం మారేడుమిల్లి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సనాతన బాబు, వెంగళరావు కృష్ణారెడ్డి ఉన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-చింతపల్లి: చింతపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఆయన సతీమణి రాధ ఆధ్వర్యంలో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికి భారీ అన్నసమారాధనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి వినాయకరావు, పెద్దిరెడ్ల బేతాళుడు తదితరులు పాల్గొన్నారు.

7న కన్యకాపరమేశ్వరి జయంతి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వన్‌టౌన్ ప్రాంతంలో 148 సంవత్సరాల చరిత్ర గల కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఈనెల 7 న అమ్మవారి 1075 వ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు దేవాలయ సంఘ అధ్యక్షులు అరిశెట్టి దినకర్ తెలిపారు. గురువారం ఆలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరోజు తెల్లవారుజాము 3 గంటలకు సుప్రభాతంతో మొదలై ప్రత్యేక క్షీరాభిషేకం అమ్మవారికి సువర్ణవస్త్రా లంకరణ, స్వర్ణపుష్పాలతో ప్రత్యేకపూజలు, 102 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు, వాసవి మూలమంత్ర హోమంతో పాటు మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు జగదాంబజంక్షన్ అంబికా బాగ్ నుండి కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్రలో పలువరు భక్తులు ఏకరూప దుస్తులతో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రలమానికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పెనుగొండ కామరాజు,కోశాధికారి దోమవెంకటబాలాజీ కుమార్, బొడ్డు రఘు, పెనుగొండ చంద్రశేఖర్, కెఎంవిఎస్ టి రామకష్ణ, పాలూరి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.